
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 240 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 17 సెప్టెంబర్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 240 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 31 july 2024 PAGES : 8 PRICE : 3/-

## రండి... విగ్రహాన్ని ఎవడు తొలగిస్తాడో

# నేను చూస్తా



- సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్
- సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ
- నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లెళ్లు మొలిపిస్తానని వార్నింగ్
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా తామే పెడతాం
- గాంధీ కుటుంబం గురించి మాట్లాడే అర్హత లేదు

హైదరాబాద్

తెలంగాణ సెక్రటేరియట్ లో రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటు అంశం తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహమా? అంటూ కేటీఆర్ సహా బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో బదులిచ్చారు. ఇవాళ రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన... ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు. రండి... విగ్రహాన్ని ఎవడొచ్చి తొలగిస్తాడో నేను కూడా చూస్తా... మాపై నోరు జారితే ఫాంహౌస్ లో జిల్లెళ్లు మొలిపిస్తా అని హెచ్చరించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా తామే పెడతామని స్పష్టం చేశారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని వెల్లడించారు. తెలంగాణను మొత్తం దోచుకోవాలి, తామే దోచుకోవాలని కేసీఆర్ కుటుంబం భావిస్తోందని, కానీ కాంగ్రెస్ కార్యకర్తలు బండకేసి కొడతారని వాళ్ల - మిగతా3లో



## కేరళలో నిపా కలకలం

- మరోసారి మాస్క్ తప్పనిసరి..!
- వైరస్‌ని అదుపులో చేసేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యలు
- నిపా వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకుతుంది.

## సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

- సీఎం రేవంత్‌కు హరీశ్ రావు బహిరంగ లేఖ
- కేసీఆర్ గారు రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు తీసుకున్నారు
- ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేశారు
- పేద, మధ్య తరగతి విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలనే ఆలోచనతో పెద్ద సంఖ్యలో గురుకులాలను ఏర్పాటు చేశారు.
- గురుకులాల పరిస్థితి మరింత అధ్వాన్నం..



హైదరాబాద్

తెలంగాణలో విద్యావ్యవస్థ రోజురోజుకు పతనమవుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మితమవుతుందన్న మాటలకు అత్యంత ప్రాధాన్యమిచ్చిన కేసీఆర్ గారు రాష్ట్రంలో విద్యావ్యవస్థ బలోపేతానికి - మిగతా3లో



## నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

నిజాం నవాబు తోకముడిచి భారత్‌కు లొంగిపోయిన రోజు

తెలంగాణ ప్రజలకు తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు

హైదరాబాద్

అది పరాయి పాలన నుంచి విముక్తి పొందిన దినం సొంతగడ్డపైనే పరాయివారిగా బతుకులీడుస్తున్న ప్రజలు జరిపిన యుద్ధం భూస్వాముల దౌర్జన్యాలు, నిజాం రాజరిక దుర్మార్గ వ్యవస్థ, రజాకర్ల అమానుషాలు తెలంగాణను అణువణువునా పట్టిపీడించిన అన్ని దుర్మార్గాల నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందడానికి జరిగిన మహా సంగ్రామమది భారతదేశంలో హైదరాబాద్ సంస్థాన విలీనం చరిత్రాత్మకమైన ఉదంతం నిజాం నవాబు తోకముడిచి - మిగతా3లో



## సీఎం మమతా బెనర్జీ ఆఖరి ప్రయత్నం సఫలం

- చర్చలకు వైద్యుల అంగీకారం
- సీఎం మమతా బెనర్జీ 5వ ప్రయత్నంలో చర్చలకు సమ్మతం తెలిపిన వైద్యులు
- పూర్తిగా వీడియోగ్రఫీ చేయాలని డిమాండ్
- సీఎస్ పంపిన మెయిల్‌కు స్పందించిన వెస్ట్ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్



## మీరెందుకు భయపడుతున్నారు

తెలంగాణ విమోచన దినోత్సవాలు నిర్వహిస్తే నేనే పాల్గొంటా..

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్

పరేడ్ గ్రౌండ్ విమోచనోత్సవాలకు సీఎం రావాలి. నిజాం పాలన నుండి విముక్తి కల్పించిన పటేల్ మాకు ముమ్మాటికీ హీరోనే మేం ఆయన వారసులమే నని ఎంపి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే సర్దార్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. 6 గ్యారంటీలపై డైవర్ట్ చేసేందుకు రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారు. .కేసీఆర్ కుటుంబం ఖాళీగానే ఉంది కదా.. ఢిల్లీ - మిగతా3లో

## ఒవైసీలకు భయపడి..

# విమోచన మానేస్తారా

## ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య ఓ విషయంపై ఎప్పుడూ వివాదం నెలకొంటుంది. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచనా దినోత్సవంగా నిర్వహించాలని బీజేపీ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో.. బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ఒవైసీ బ్రదర్స్, ముస్లింలతో అవసరాలు, ఓటు బ్యాంకు కోసమే తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించలేదని గతంలో బీఆర్ఎస్ పై, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచనా దినోత్సవంగా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కి బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీలకు భయపడే విమోచనా దినోత్సవం నిర్వహించడం లేదా అని తన లేఖ ద్వారా ప్రశ్నించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఒవైసీ బ్రదర్స్‌కు భయపడే నిర్వహించలేదు అని, అందుకే బీఆర్ఎస్ హయాంలో సమైక్యత దినోత్సవంగా నిర్వహించారని మహేశ్వర్ రెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉన్నా.. విమోచనా దినోత్సవానికి బదులుగా ప్రజాపాలన దినోత్సవం అంటోందన్నారు. ఏ విధంగా చూసినా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కో పేరుతో తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను విస్మరిస్తున్నాయని విమర్శించారు. మరో రెండు రోజులు ఉందని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం దీనిపై నిర్ణయం తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి - మిగతా3లో

వెలుగు

మంగళవారం
17 సెప్టెంబర్

# రైతాంగ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరించడం దారుణం

...డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 16:** నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్రీకరించడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ తీవ్రంగా వ్యతిరేకించారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రజా సంఘాలు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డివైఎఫ్ఐ పట్టణ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మతోన్మాద భావజాలాన్ని నేటితరం యువతకు తప్పుడు పద్ధతుల్లో చూపిస్తున్నారని బిజెపి పార్టీపై మండిపడ్డారు. నాడు నైజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడి అనేకమంది కమ్యూనిస్టు యోధులు ప్రాణాలు అర్పించారని వారి ఆత్మ బలిదానాల ఫలితంగానే నేడు స్వేచ్ఛ స్వాతంత్ర వాయువులు అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం చరిత్రను మార్చాలనే కుట్ర చేస్తుందని ఆరోపించారు. వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని తీసుకొని ప్రజా సమస్యలపై యువత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎంఎ ఇక్బాల్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చెన్న రాజేష్ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ జిల్లా కమిటీ సభ్యులు వడ్డెమాను విప్లవ కుమార్ మాదాని నవీన్ యాట సందీప్ ఆలేటి రాము ఎండి అఖిల్ యాసారపు ప్రసాద్ గాడిపల్లి ప్రశాంత్ దండు నాగరాజు మంగళపల్లి శివకుమార్ ఎండి బాబా నూరుద్దీన్ ఆర్ వినయ్ సన్నీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథులు

కాకర వాయి గ్రామాలలో ఘనంగా గణేష్ శోభాయాత్ర





**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 16:** వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంగరంగ వైభవంగా తొమ్మిది రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించి కుంకుమ పూజలు దీపాల అలంకరణ అన్నదానాలు నిర్వహించి నవరాత్రులు మండపాల వద్ద మహిళలు చిన్నారులు ఆట పాటలతో కన్నుల పండగ సాగిన గణేష్ ఉత్సవాలు నవరాత్రులు ముగియడంతో సోమవారం గణనాథులను గంగమ్మ ఒడికి చేర్చారు. మండల పరిధిలోని కాకరకాయ గ్రామంలోని శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ శోభాయాత్ర నిర్వహించారు. గణేషుని దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరామని ప్రతి సంవత్సరం గణేష్ ఉత్సవాలను ఎలువారి గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. శోభాయాత్ర లో డీజే స్టెప్పులతో యువకుల ఆట పాటలతో గ్రామంలో సందడి నెలకొంది ఈ కార్యక్రమాలలో పెనుగొండ ఉప్పలయ్య అబ్రపురి కృష్ణ చారి బూరగొమ్ముల సంపత్ కుంభం మల్లయ్య వేటగారి ఉపేందర్ గూడూరు సతీష్ మొరా గణేష్ దీకొండ నాగభూషణం భూక్య విజయ్ పాసి కంటి వెంకటేష్ గౌరబోయిన ఆంజనేయులు దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు..

## తండ్రి మందలించాడని క్షణికావేశంలో ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 16:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని సూరారం కాలనీ రాజీవ్ గృహకల్ప లో అశోక్ అనే యువకుడు కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. అతడి వయసు 17 సంవత్సరాలు, కాగా చింతల్ లోనీ నారాయణ జూనియర్ కాలేజ్ లో క ఇంటర్ మొదటి సంవత్సర చదువుతున్నాడు. శనివారం సాయంత్రం స్నేహితులతో కలిసి గణేష్ నిమజ్జనానికి వెళ్లడంతో రాత్రి ఇంటికి రాలేదు. దాంతో తండ్రి అశోక్ ను మందలించడంతో క్షణికావేశంలో ఇంటి నుంచి వెళ్లిపోయి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సూరారం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. విద్యార్థి ఆత్మహత్యపై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు ఏం చేసినా ఏం చెప్పినా ఇది పిల్లల బాగు కోసమేనని.. వాళ్లు మిమ్మల్ని ఏదో అన్నారని ఇలాంటి పిచ్చి పనులు చేయవద్దని యువతకు పోలీసులు సూచించారు. ఇలా ఆత్మహత్య చేసుకుంటే తల్లిదండ్రులకు కడుపుకోత తప్ప మిగిలేది ఏం ఉండదని.. చనిపోయి మీరు సాధించేది ఏం లేదని గుర్తుంచుకోవాలన్నారు. చిన్న చిన్న విషయాలకే తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. పరీక్షలలో ఫెయిల్ అయితే జీవితం అయిపోయింది అన్నట్లుగా భావించి ఆత్మహత్య చేసుకుంటున్నారు. సెల్ ఫోన్ కొనివ్వలేదని కొందరు యువత కొత్త డ్రెస్ ఇవ్వలేదనో బైక్ కొనివ్వలేదనో ఏదో ఒక కారణంతో ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు పెరిగిపోతున్నాయని సూరారం సిఐ ఈ సందర్భంగా తెలియజేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి భార్యకు గాయాలు





**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి సెప్టెంబరు 16:** రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా భార్య తీవ్రగాయాలపాలైన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే బీహార్ రాష్ట్రానికి చెందిన రాకేష్ రాయ్ (33) బౌరంపేటలో వాచ్ మెన్ గా ఉంటూ కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ఉదయం భార్యతో కలిసి తన ద్విచక్రవాహనం పై షాపూర్ నగర్ నుండి బౌరంపేటకు బయలు దేరాడు. ఉదయం సుమారు 6.40 నిమిషాలకు బౌరంపేట కమాన్ దగ్గరకు రాగానే మియాపూర్ నుండి బహదూర్ పల్లి కి వెళ్తున్న రెడి మిక్స్ వాహనం అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. భారీ వాహనం ఎడమ వైపు చక్రాలు బాధితుని పై ఎక్కి తలకు బలమైన గాయాలై అక్కడికి అక్కడే మృతి చెందాడు. వెనక కూర్చున్న భార్య గుడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యం అతి వేగమే ప్రమాదానికి కారంగా తెలుస్తుంది. డ్రైవర్ పరారీలో ఉన్నట్లు సమాచారం. రెడి మిక్స్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్న దుండిగల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నా ఖమ్మం కోసం నేను మానవత్వం చాటుకున్న అంగన్ వాడి టీచర్ ఉండేటి ఉపేందర్ నాగేంద్ర



**షణ్ముఖ వెలుగు తిరుమలాయపాలెం ప్రతినిధి సెప్టెంబరు 16:** ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నిరాశ్రయులై తీవ్రంగా నష్టపోయిన వరద బాధితుల కోసం జిల్లా కలెక్టర్ ముజమ్మి ల్ ఖాన్ పిలుపు మేరకు గ్రామ పంచాయతీ నుంచి వసూలు చేస్తున్న సహాయం లో భాగంగా దమ్మాయిగూడెం గ్రామానికి చెందిన అంగన్ వాడి టీచర్ ఉండేటి ఉపేందర్ నాగేంద్ర పదివేల నూట పదహారు రూపాయల దమ్మాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి కి అందించారు చిరు ఉద్యోగి అయిన తను పెద్ద మొత్తంలో సహాయం చేసి మానవత్వం చాటుకుని ఇతరులకు ఆదర్శంగా నిలిచి పలువురి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ పంచాయతీ సిబ్బంది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఉపయోగపడే విధంగా కళారూపాలు ఉండాలి



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబర్ 16:** యాదాద్రి భువనగిరి జిల్లా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సర్వసభ్య సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు లో సిపిఐ(ఎం-ఎల్ )న్యూడెమోక్రసీ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేణు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం కళాకారుల బాధ్యత దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. అశ్లీల చిత్రాలకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కళాకారులు కళారూపాలు తయారు చేసుకోవాలన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే కళారూపాల నిర్మాణ రూపం పద్ధతిని వివరించారు. ఈ సందర్భంగా నిర్మాణ పరంగా యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా శికిలం కుమారస్వామి ప్రధాన కార్యదర్శిగా ధారా భాస్కర్ ఉపాధ్యక్షులుగా ఇక్కిరి శ్రీనివాస్ సహాయ కార్యదర్శిగా ఇక్కిరి సహదేవ్ కోశాధికారిగా ఎలగందుల సిద్దులు కమిటీ సభ్యులుగా మారు జోడు సిద్దేశ్వర్ మాలోతు మోతిలాల్ ను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత




**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 16:** ఇటీవల అనారోగ్యానికి గురైనా ఆలేరు పట్టణంలోని 6వ వార్డు శాంతి నగర్ కాలనీకి చెందిన పడుతం మేరీయా కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఎజాస్ అంగిడి ఆంజనేయులు వట్టిపల్లి రాజు కూళ్ల సిద్ధులు జట్ట సిద్దులు వట్టిపల్లి లక్ష్మణ్ పల్లె శ్రీను జాషువా కాలనీవాసులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణనాథుని శోభాయాత్ర



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం శివాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని శోభాయాత్ర సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులు గణనాథుని కి ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలతో నృత్యాలు చేస్తూ గణనాథుని కి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పంతులు వేదాటి సత్యం చింతకింది రామానుజం పులగం భాస్కర్ పాశికంటి సంతోష్ వలబోజు చందు చారి బొద్దుల రమేష్ చిట్టిమిల్ల వెంకటేష్ పిస్క ఉపేందర్ మార్గం శ్రీను బొమ్మ లింగం మార్గం శ్రీను బొమ్మ మురారి మేడిగే శ్యామ్ మంతపురి భరత్ కుమార్ గంజి రాజేష్ కోరుటూరి రాజు చిమ్మి ఆనంద్ కన్న వినయ్ చిక్క రమేష్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో మహాదేవ పూర్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మృతి



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి సెప్టెంబరు 16 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మండల కేంద్రంలో బిజెపి సభ్యత నమోదు కార్యక్రమం చేస్తుండగా కస్మాత్తుగా గుండెపోటు రావడం జరిగింది. ఆసుపత్రికి తీసుకువెళ్లే క్రమంలో మార్గ మధ్యంలోనే మృతి చెందాడు. హఠాన్మరణంతో బీజేపీ శ్రేణులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు అయన మరణం పార్టీ కి తీరని లోటు ఈయన విద్యార్థి దశ నుండి బిజెపి పార్టీలో చాలా చురుగ్గా పనిచేసుకుంటూ ఎన్నో కార్యక్రమాలను చేశారు గత ఎన్నికల సమయంలో బిజెపి పార్టీలో ముందు వరుసలో ఉండి కష్టపడి ఈ ప్రాంతం నుంచి మంచి గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి చల్ల నారాయణ రెడ్డి ఆకుల శ్రీధర్ బీజేపీ మండల నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆత్మకు శాంతి కలగాలని నివాళులు అర్పించారు

## అడ్డ గూడూరులో ఎస్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుని మజ్జనోత్సవం

లక్కీ డ్రా లో లడ్డును స్వాధీనం చేసుకున్న అయాన్స్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 16:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఎస్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్వీఆర్ యూత్ ఆధ్వర్యంలో లడ్డు లక్కీ డ్రా ను ఏర్పాటు చేశారు ఈ లడ్డు లక్కీ డ్రా కు ముఖ్య అతిథిగా అడ్డ గూడూరు ఎస్సై డి నాగరాజు హాజరై లక్కి డ్రా ను ప్రారంభించగా అడ్డ గూడూరు పట్టణానికి చెందిన అయాన్స్ లక్కీ డ్రా లో లడ్డును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గణనాథుని విగ్రహాన్ని భారీ వాహనం పై ఉంచి యూత్ సభ్యులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు గణేష్ నిమజ్జనం లో యూత్ సభ్యులు బ్యాండ్ చప్పుళ్లతో రంగులు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ డాన్సులు చేస్తూ గణనాథుని విగ్రహాన్ని అడ్డ గూడూరు చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఆర్ యూత్ సభ్యులు ప్రజా ప్రతినిధులు భక్తులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని కి ప్రత్యేక పూజలు నిర్వహించిన నాగుల పల్లి రమేష్ ఏనుగు బీరు మల్లు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి సెప్టెంబరు 16:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో ఎస్ వి ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా సోమవారం రోజున కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగుల పల్లి రమేష్ ఏనుగు బీరు మల్లు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వెదురు దినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో కదలి రావాలి



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 16:** కరీంనగర్ జిల్లా మేదర సంఘం జిల్లా అధ్యక్షులు మదిర రవీందర్ పిలుపునిచ్చారు సోమవారం జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర రవి మాట్లాడుతూ సెప్టెంబరు 18 వ తేదీన ఉదయం 10.00 గంటలకు కరీంనగర్ జిల్లా మేదర సంఘం ఆధ్వర్యంలో సమావేశమై ప్రపంచ వెదురు దినోత్సవం వేడుకల్లో భాగంగా కరీంనగర్ గీత భవన్ చౌరస్తా నుండి ర్యాలీ ప్రారంభమై కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడం జరుగుతుంది అని తెలిపారు కావున కరీంనగర్ జిల్లాలోని ప్రతి మండలం గ్రామం నుండి అధిక సంఖ్యలో పాల్గొని ప్రపంచ వెదురు దినోత్సవం విజయవంతం చేయగలరని రవి కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వలిపిరెడ్డి లచ్చయ్య సహాయ కార్యదర్శి సిలువేరు సత్యనారాయణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ కుల రాజనర్సు కరీంనగర్ పట్టణ అధ్యక్షులు ఏకుల రమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి వాసం సర్వేశం కొత్త పెల్లి మండల అధ్యక్షులు మధిర గంగాధర్ పట్టణ అధ్యక్షులు పిట్టల కనకయ్య రేపాల వీరస్వామి ప్రభాకర్ బాలయ్య వెంకన్నరసు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల లోని వినాయక నిమజ్జనం స్థలాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి సెప్టెంబరు 16:** కోరుట్ల లో మంగళవారం జరుపుకునే వినాయక నిమజ్జనం కోసం ఏర్పాట్లను పరిశీలించిన కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా పట్టణం లోని బతుకమ్మ వాగు కంచర కుంట యెకిన్ పూర్ వాగులో విద్యుత్తు దీపాలు అలంకరించినట్లు తెలిపారు విగ్రహ నిర్వాహకులు తగిన సమయం లో వారి వారి అలంకరించిన రథాలను గ్రౌండ్ లో సూచించిన నెంబర్ ల పై ఉంచి అధికారులకు సహకరించి సమయపాలన పాటించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ అరుణ్ సానిటరీ ఇన్ స్పెక్టర్ అశోక్ మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు జయంతి వేడుకలు





**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి సెప్టెంబరు 16:** హుజురాబాద్ పట్టణ కేంద్రంలో వొడితల రాజేశ్వర్ రావు జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కుమారులు కిషన్ రావు,శ్రీనివాస్ రావు,మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు కుటుంబ సభ్యులు అభిమానులు,ఆత్మీయుల మధ్య జయంతి వేడుకలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి రాజేశ్వర్ రావు సాగునీరు,త్రాగునీటి సరఫరా కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ ఎంపీ వొడితల రాజేశ్వర్ రావు 93వ జయంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో గల రాజేశ్వర్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సందర్భంగా హుజురాబాద్ ప్రాంతానికి ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. పేదల పక్షాన నిలబడి వారికి కనీస అవసరాలు తీర్చడానికి ప్రయత్నం చేశాడని,గల్లి నుండి ఢిల్లీ వరకు అందరితో కలివిడిగా మెదిలి హుజురాబాద్ అభివృద్ధికి తనవంతు సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు.తాత ఆశయాలను కొనసాగిస్తూ ,ప్రజలకు సేవ చేయడంలో ప్రణవ్ ముందు ఉంటున్నారని,రాబోయే కాలంలో హుజురాబాద్ ప్రజలకు ప్రణవ్ మరింత సేవ చేస్తారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడుతూ.. హుజురాబాద్ ప్రాంతానికి వొడితల (సింగాపురం) రాజేశ్వర్ రావు సేవలు మరువలేనివని హుజురాబాద్ నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావున ఇక్కడి రైతుల అవసరాలకు గుర్తించి అప్పుడే కాకతీయ కేనాల్ ఈ ప్రాంతానికి రావడానికి కృషీ చేశారని వారి కృషి వల్ల ఈనాడు హుజురాబాద్ ప్రాంతం సస్యశ్యామలంగా ఉందని అన్నారు.తాగునీటి సమస్యల బారిన పడకుండా ఉండేందుకు మంచినీటిని ఇంటి ఇంటికి అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి సుమారు ఎనిమిది కోట్లు ఆనాడే మంజూరు చేయించి 33 గ్రామాలకు మంచినీటి సరఫరా కోసం కృషి చేశారని అన్నారు.వారి అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయాలను కుటుంబ సభ్యులుగా ముందుకు తీసుకు పోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీ లో కోలాహలంగా వినాయక నిమజ్జనం





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 16:** నవరాత్రులు పూజలు అందుకున్న గణ నాథుడు ఆదివారం రాత్రి భక్తుల కోలాహలం మధ్య నిమజ్జనానికి తరలి వెళ్లాడు. చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణ నాథుడు డీజే చప్పుళ్లతో బ్యాండ్ మేళతాళాలతో నిమజ్జనానికి తరలించారు. యువకుల డీజే నృత్యాలు చిన్నారుల చిందులతో మహిళల నృత్య ప్రదర్శనలతో అర్ధరాత్రి వరకు ఊరేగింపు నిర్వహించారు. యువకులు చిన్నారులు 'గణపతి బప్పా మోరియా' అంటూ ఆనందంగా పరవశించి పోతూ రాంపల్లి చెరువుకు నిమజ్జనానికి తరలివెళ్లారు.వినాయక నిమజ్జన కార్యక్రమంలో కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించారు. ముందుగా గణేష్ లడ్డూ,కలశం వేలం వేయగా భక్తులు వేలంలో పాల్గొని వాటిని వారి సొంతం చేసుకున్నారు.వేలం పాటలో లడ్డును 1,26,000 వేల రూపాయలకు గంగపురం ఉమేష్ దక్కించుకోగా.. కలశం ను మేడ బాపు రాజు 31,616 వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు.అదేవిధంగా పలు క్రీడలలో పాల్గొని గెలుపొందిన వారికి నిమజ్జన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాసాల కుమార్ యాదవ్,ఏర్పుల మహేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

# మెట్ పల్లిలో వెల్లివిరిసిన మత సామరస్యం

- వినాయక నిమజ్జనోత్సవంలో మంచినీరు పంపిణీ చేసిన ముస్లీం యూత్ సభ్యులు -


- అభినందనలు అందుకుంటున్న ముస్లీం యూత్ సభ్యులు



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి క్రైమ్ ప్రతినిధి సెప్టెంబరు 16:** మెట్ పల్లిలో తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న గణనాథుడు శనివారం గంగమ్మ ఒడిలోకి వెళ్ళిపోయాడు. అయితే మెట్ పల్లి పట్టణంలో సోమవారం జరిగిన వినాయక నిమజ్జనోత్సవంలో పట్టణానికి చెందిన కొంతమంది ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు మత సామరస్యాన్ని చాటుకున్నారు. వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గణనాథుల విగ్రహాలను ఊరేగించగా శోభాయాత్ర లో పాల్గొన్న భక్తులకు కొంతమంది ముస్లిం మైనారిటీ యూత్ సభ్యులు ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసుకొని మంచి నీటిని పంపిణీ చేసి ఆకట్టుకున్నారు. మెట్ పల్లి పట్టణానికి చెందిన ముస్లీంపుర యూత్, మార్వెల్ యూత్ సభ్యులు భక్తులకు ఉచితంగా మంచి నీటిని పంపిణీ చేశారు. గత ఇరవై రెండు సంవత్సరాలుగా కొంతమంది ముస్లిం సోదరులు గణేష్ నిమజ్జనం సందర్భంగా హిందూ సోదరులకు చల్లటి మంచినీళ్ల ను ఉచితంగా సోదర భావంతో పంపిణీ చేసి గంగా జమున తహసీబ్ హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే పదాలతో మరోసారి కులాలు మతాలు వేరైనా తామంతా భారతీయులమని నిరూపించారు. పట్టణంలో మత సామరస్యాన్ని మరింత ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు చేపట్టిన యూత్ సభ్యులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ చైర్ పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ టి మోహన్ ఎస్సై చిరంజీవి తో పాటు పలువురు పట్టణ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు యూత్ సభ్యులు మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అనే నినాదానికి నిదర్శనం ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో అన్ని వర్గాల ప్రజలు హాయిగా జీవనం సాగిస్తున్నారని కులాలు మతాలకు అతీతంగా వ్యవహరిస్తున్నారన్నారు. అయితే మతసామరస్యాన్ని మరింతగా పెంపొందించేందుకు మా యూత్ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు. పట్టణంలో హిందూ ముస్లిం భాయి భాయి అన్న నినాదం మరింత వర్ధిల్లే విధంగా పని చేస్తామని ఎన్ని కులాలు మతాలు ఉన్నప్పటికీ మనుషులంతా ఒక్కటే అన్న నిజాన్ని ప్రతి ఒక్కరు గుర్తుపెట్టుకోవాలన్నారు. కులాలు మతాలకు అతీతంగా సేవ చేయడం ఎంతో అదృష్టంగా భావించాలని ఈ సేవ కార్యక్రమాలను యధావిధిగా కొనసాగించేందుకు మరింత పని చేస్తామని తెలిపారు. యూత్ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నాయి. వాటిని అలాగే కొనసాగించి స్ఫూర్తిని నింపాలి.

ఈ కార్యక్రమంలో ముస్లీంపుర యూత్ మార్వెల్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హీటెక్కిన ఢిల్లీ పాలిటిక్స్



**న్యూఢిల్లీ :** ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్.. సీఎం పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కేజ్రీవాల్ విసిరిన క్రేజీ ఛాలెంజ్.. ఢిల్లీ రాజకీయాల్ని హీటెక్కించింది. మద్యం పాలసీ కేసులో అరెస్టయి శనివారమే బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్.. సంచలన ప్రకటన చేశారు. రెండురోజుల్లో రాజీనామా చేస్తా.. కొత్త ముఖ్యమంత్రిని ఎన్నుకుంటా.. ప్రజాక్షేత్రంలో పోరాడి.. కడిగిన ముత్యంలా బైటికొచ్చాకే మళ్లీ ముఖ్యమంత్రి అవుతా.. అరవింద్ కేజ్రీవాల్ విసిరిన ఓపెన్ ఛాలెంజ్ ఇది.ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తానని కేజ్రీవాల్ చెప్పగానే, వద్దువద్దంటూ నినాదాలు చేశారు ఆమ్‌ఆద్మీ కార్యకర్తలు. కానీ.. దోషిగా పడ్డ మరకను తుడిచేసుకోవాలి.. నిర్దోషిగా నిరూపించుకునేంత వరకు ఈ పదవి నాకొద్దు అన్నారు కేజ్రివాల్. నేను అవినీతికి పాల్పడలేదని వాళ్లకూ తెలుసు.. నా పార్టీని చీల్చి, సొంత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నదే వాళ్ల కుట్ర అంటూ బీజేపీపై విరుచుకుపడ్డారు కేజ్రివాల్.ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ఈ నిర్ణయంపై సామాజిక కార్యకర్త అన్నా హజారే స్పందించారు. అరవింద్ కేజ్రీవాల్ రాజకీయాల్లోకి రావడానికి ముందే తాను నిరాకరించానని అన్నారు. 'రాజకీయాల్లోకి వెళ్లొద్దని.. సమాజానికి సేవ చేయాలని, దాంతో గొప్ప వ్యక్తి అవుతారని సూచించినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇద్దరం కలిసి ఉన్నామని, రాజకీయాల్లోకి రావద్దని..సామాజిక సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో ఉండాలంటూ పదే పదే చెప్పానన్నారు. గతంలో సంతోషం వ్యక్తం చేసిన ఆయన, ఆ తర్వా అతని హృదయంలో ఉన్నది ఇప్పుడు లేదన్నారు.ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో శుక్రవారం తీహార్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన కేజ్రీవాల్, మరికొద్ది రోజుల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) సమావేశం ఉంటుందని చెప్పారు. ఎమ్మెల్యేలను, పార్టీకి చెందిన ఓ నేతను ముఖ్యమంత్రిని ఎన్నుకుంటారు. ఫిబ్రవరిలో ఢిల్లీలో ఎన్నికలు జరగాల్సి ఉందని, అయితే నవంబర్‌లో మహారాష్ట్రతో పాటు దేశ రాజధానికి కూడా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు కేజ్రీవాల్.ప్రజలు నాకు నిజాయితీ సర్టిఫికేట్ ఇచ్చినప్పుడే ముఖ్యమంత్రి కుర్చీపై కూర్చుంటానని సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. జైలు నుంచి వచ్చిన తర్వాత అగ్నిపరీక్ష ఇవ్వాలనుకుంటున్నానన్నారు. నిజాయితీపరులమని ప్రజలు చెప్పినప్పుడే ముఖ్యమంత్రిని అవుతానని, సిసోడియా ఉప ముఖ్యమంత్రి అవుతారని కూడా ఆయన అన్నారు.అరవింద్ కేజ్రీవాల్ అధికారికంగా సంతకాలు చేయకూడదంటూ బెయిల్ షరతుల్లో పేర్కొంది సుప్రీంకోర్టు. ఈ నేపథ్యంలో తాను సిగ్నేచర్ పవర్ లేని సీఎంగా ఎలా ఉంటారంటూ దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. అధికారాల్లేని ముఖ్యమంత్రిగా ఉండడం కంటే తప్పుకోవడమే బెటరని కేజ్రివాల్ నిర్ణయించుకున్నారు. దాని ఫలితమే ఈ సంచలన ప్రకటన.ఇక షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. కానీ.. ఈ ఏడాది నవంబర్ నెలలోగానే మహారాష్ట్ర అసెంబ్లీతోపాటే డిల్లీ అసెంబ్లీకీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు సీఎం కేజ్రీవాల్. అసెంబ్లీని ముందస్తుగా రద్దు చేస్తే.. ఎలక్షన్ కమిషన్ తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి.

# పెద్దిరెడ్డిని సైడ్ చేసినట్టేనా



**కర్నూలు :** రాయలసీమలో వైసీపీకి అంతో ఇంతో మర్యాద నిలిపిన జిల్లా అంటే ఉమ్మడి చిత్తూరు జిల్లా అని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు రెండు ఎంపీ స్థానాలు గెలిచిన జిల్లా చిత్తూరు ఒక్కటే.. రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ నుంచి నలుగురు ఎంపీలు గెలిస్తే అందులో ఇద్దరు ఈ జిల్లా నుంచే గెలిచారు. ఇక జిల్లా నుంచి గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలు ఒక ఫ్యామిలీ వారే.. పుంగనూరు నుంచి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె నుంచి ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డిలు మెజార్టీలు గణనీయంగా తగ్గినా గట్టెక్క గలిగారు. రాజంపేట ఎంపీగా గెలిచిన మిథున్‌రెడ్డి కూడా పెద్దిరెడ్డి వారసుడే.జగన్ అధికారంలో ఉన్న అయిదేళ్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పెత్తనం ఒక రేంజ్లో నడిచింది. రాయలసీమ జిల్లాల్లో అనధికార సీఎంగా ఆయన చెలామణి అయ్యారు. అలు ప్రభుత్వంలో నెంబర్ టూగా ఫోకస్ అయ్యారు. అలాంటాయనికి జగన్ జిల్లాలో ఊహించని షాక్ ఇచ్చారు. నిజంగా పార్టీ పునర్మిణాంపై దృష్టి సారించారో? లేకపోతే ఇంకే లెక్కలు వేసుకున్నారో కాని జిల్లాలో పరాజయం పాలైన నేతలకు పార్టీలో కీలక పదవులు కట్టబెట్టారు. తన నమ్మిన బంటు అయిన మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఇప్పటికే రాష్ట పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చి సొంత పార్టీలోనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఉండవల్లి ప్యాలెస్‌లో చిత్తూరు జిల్లా నాయకులతో భేటీ అయిన జగన్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఉండమని అదేశాలు ఇచ్చారంట. జిల్లా వైసీపీ శ్రేణులతో పెద్దాయనగా పిలిపించుకునే పెద్దిరెడ్డికి అది మింగుడుపడటం లేదంటున్నారు. జగన్ లెక్కల వెనుక కారణమేంటని ఆరా తీస్తే ఆసక్తికర విషయాలు బయటపడుతున్నాయి. పెద్దిరెడ్డి అనుచరులను టార్గెట్ చేసుకుని వారి వల్ల ఓటమి పాలయ్యామని జగన్‌కు ఫిర్యాదులు చేస్తున్నారంట జిల్లా నేతలు.జిల్లాలోని దాదాపు ప్రతి నియోజకవర్గంలో పెద్దిరెడ్డికి సొంత కేడర్ ఉంది. సొంత పార్టీలో తనకు నచ్చని నేతలను ఓడించడానికి పెద్దిరెడ్డి తన సైనాన్ని ఉపయోగించారన్న ఆరోపణలున్నాయి. ఆ క్రమంలో చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఎన్నికల తర్వాత పెద్దిరెడ్డి అనుచరుడు అయిన ఎర్రవారిపాల్యం మండలానికి చెందిన ఎమ్మార్సీ రెడ్డి అనే నేతను పార్టీ నుంచి సస్పెండ్ చేయించారు. ఆయన ఎన్నికల్లో తనకు వ్యతిరేకంగా పనిచేసాడని అరోపించారు. అయితే ఆ నాయకుడు పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ పెద్దిరెడ్డితో కనిపిస్తుండటం విశేషం. నగరి నియోజకవర్గంలో రోజా కంటే ముందు నుంచి పార్టీలో ఉంటు పార్టీ కోసము పనిచేసిన కేజే కూమార్ ,అయన భార్య నగరి మాజీ మున్సిపల్ చైర్మన్ శాంతిని కూడా పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు అయిన ఎమ్మెల్సీ భరత్ ప్రకటన విడుదల చేశారు. 2014 నుంచి 19 మధ్యకాలంలో కేజే కుమార్ భార్య నగరి మున్సిపల్ చైర్ పర్సన్ గా పనిచేశారు. అదే సమయంలో పలుసార్లు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో వారు అరెస్టయ్యారు. అయితే 2019 తర్వాత రోజా వారిని పట్టించుకోవడం లేదని విమర్శలు వచ్చాయి. కుటుంబ పెత్తనము జరుగుతుందని అసమ్మతి నాయకులు విమర్శించారు.రోజాకు టికెట్ ఇవ్వవద్దని డిమాండ్ చేసిన వారిలో కేజే కుమార్ దంపతులు కూడా ఉన్నారు. అయితే రోజా వ్యతిరేక నేతల్లో అందరూ వైసీపీని వీడినా ఆ దంపతులు మాత్రం జగన్‌పై అభిమానంతో పార్టీలోనే కనసాగుతూ వచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత కెజె కూమార్ భార్య శాంతి ఏకంగా నగరికి శని వదిలి పోయిందని సెల్ఫీ వీడియో పెట్టడం కూడా అప్పట్లో సంచలనం రేపింది. ఆ క్రమంలో పార్టీ సమావేశంలో రోజాకు మద్దతుగా చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన విజయానందరెడ్డి కూడా మాట్లాడటంతో ఇప్పుడు కుమార్ దంపతులను సస్పెండ్ చేశారంట.అలాగే చిత్తూరులో కూడా తనకు వ్యతిరేకంగా పనిచేసాడని పెద్దిరెడ్డి అనుచరుడు మొదలియార్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ అయిన బుల్లెట్ సురేష్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారంట.. వారితో పాటు మరికొంత మంది పెద్దిరెడ్డి అనుచరుల పేర్ల లిస్టును కూడా పార్టీ ఆఫీసులో సమర్పించారంట. వారి విషయంలో కూడా త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది.మరో వైపు పలమనేరు మాజీ ఎమెల్యే వెంకటేగౌడ కూడా తనకు కో అపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రెడ్డెమ్మ తో పాటు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు ఎన్నికలలో సహాకరించలేదని జగన్ ఫిర్యాదు చేశారంట. అయితే వీరిలో రెడ్డెమ్మది పెద్దిరెడ్డి వర్గం కాగా శ్రీనివాసులు మాత్రం భారతి సిఫార్సుతో పదవి తెచ్చుకున్న వ్యక్తి .. కుప్పంతో పాటు రాష్ట వ్యాప్తంగా చంద్రబాబుకు సింపతీ ఇమేజ్ పెరగడానికి సెంథిల్ లాంటి వ్యక్తులు వ్యవహారించిన తీరు కారణమని పార్టీ సమావేశంలో చర్చించుకున్నారంట.అయితే జిల్లాలో ఓవర్ యాక్షన్ చేసి పార్టీ ఇమేజ్ దెబ్బతీసిన వారిలో ఎక్కువ మంది పెద్దిరెడ్డి అనుచరులు ఉన్నారని సమావేశంలో పాల్గొన్న నేతలు అభిప్రాయపడ్డారంట. తిరుపతిలో టీటీడీ మాజీ సభ్యుడు ,పెద్దిరెడ్డి అనుచరుడు అయిన పోకల అశోక్ కూమార్ వర్గానికి చెందిన వారు జనసేనకు అనుకూలంగా పనిచేశారని అధిష్టానానికి ఫిర్యాదులు వెళ్లాయంటున్నారు. అందుకే పార్టీ సలహాదారులు ,సీనియర్లు అంతా కలిసి జిల్లాలో పార్టీ పునర్నిర్మాణ బాధ్యతను పెద్దిరెడ్డి మీదాపెట్టాలని నిర్ణయించారంట.వల్ల పార్టీ నష్ట పోయిందే వారే పార్టీని సెట్ చేయాలని జగన్ పేర్కొన్నట్లు తెలిసింది. అందుకే పెద్దిరెడ్డి జిల్లా పార్టీ బాధ్యతలు అప్పగించారంట .. అదే సమయంలో జూనియర్ అయిన చెవిరెడ్డికి కీలకమైన పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇవ్వడం కూడా ఇప్పుడు పార్టీలో చర్చగా మారింది .. కేవలం పెద్దిరెడ్డి స్థాయిని తగ్గించడానికి ఈ విధంగా చేస్తున్నారని అంటున్నార ..మొత్తం మీదా ఓటమి పాలైనా పార్టీలో తమదే పైచేయి అని రోజా, చెవిరెడ్డిలు నిరూపించుకున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.అయితే మాట్లాడకుండా ఉండలేని రోజాకు పార్టీ అధికార ప్రతినిధి పదవి ఇవ్వక పోవడం కూడా అమెను గీత దాటవద్దని హెచ్చరించడానికే అంటున్నారు? ఇటీవల వరద ప్రాంతాలకు వెళ్లకుండా అక్కడ సహాయక చర్యల గురించి మాట్లాడిన రోజా.. చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు. అయితే వారిపై రోజా చేసిన వ్యాఖ్యలు పార్టీకి మైనస్‌గా మారాయని వైసీపీ శ్రేణులు మండిపడుతున్నాయి.ఆ నోటి దూకుడు కారణంగానే రోజాకు అధికారప్రతినిధి పదవి దూరమైందంటున్నారు. మరోవైపు చంద్రబాబు కుటుంబంపై విమర్శలు చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసన సభ్యుడు బియ్యం మధుసూదన్‌రెడ్డితో పాటు మిగతా నాయకులను సైలెంట్ గా ఉండమని పార్టీ పెద్దలు హెచ్చరించారంట. మొత్తం మీదా పెద్దిరెడ్డిని జిల్లా పార్టీ బాధ్యతలకు పరిమితం చేయడంపై అయన అనుచరులు సీరియస్ గా ఉన్నారంట. మొత్తానికి అలా సాగిపోతుంది ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ రాజకీయం

# కుర్చీ సెంటిమెంట్ ఫాలో అవుతున్న మహేష్ గౌడ్



**హైదరాబాద్ :** తెలంగాణ కొత్త పీసీసీ ఛీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ పార్టీ పగ్గాలు చేపట్టారు. ఎన్నికల్లో పోటీ చేయాలని ఆశించినప్పటికీ ఈక్వేషన్లు కుదరక టికెట్ దక్కని ఆయన్ని పార్టీ పదవి వరించింది. క్రమంలో మహేష్‌కుమార్ పాటిస్తున్న సెంటిమెంట్ ఆసక్తికరంగా మారింది. మహేష్ గౌడ్ కుర్చీ సెంటిమెంట్ ను చూసి అందరూ ఆశ్చర్యపో తున్నారట. ఆయనకేంటి కుర్చీ సెంటిమెంట్ అని చర్చించుకుంటున్నారు. తే ఏవరు ఏమనుకుంటే ఏంటి. తనకు అదృష్టం తెచ్చిన కూర్చీని సెంటిమెంట్‌గా ఫాలో అవ్వడానికి ఫిక్స్ అయ్యారాయన. ఎవరి నమ్మకాలు వారివి మరి. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గాంధీభవన్లో తాను కూర్చున్న కూర్చినే ఇప్పుడు ఆయన పీసీసీ చీఫ్ ఛాంబర్‌కి మార్పించుకున్నారు. దాంతో ఆ కుర్చీ టాక్ ఆఫ్ గాంధీభవన్ అయిపోయింది. ఆ కుర్చీ వల్లే ఆయనకు అదృష్టం వరించిందిజఆయన బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ముఖ్యనేతలతో పాటు ఢిల్లీ పెద్దలు హాజరయ్యారు పార్టీ పెద్దలు పలువురు హాజరు కానుండటంతో గాంధీ భవన్ లో భారీ ఏర్పాట్లు చేశారు..అవన్నీ రోటీన్‌గా జరిగేవే అయినా ఒక కుర్చీ గురించి హస్తం పార్టీ లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. గాంధీ భవన్‌లో ఉన్న ఓ కుర్చీ కి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు వీడదీయలేని బంధం ఉందంట. మహేష్ గౌడ్ ఎక్కడ ఉంటే అక్కడ ఆ కుర్చీ ఉండాలట. కుర్చీ వచ్చిన నాటి నుంచి మహేష్ గౌడ్‌కు అన్ని కలసి వచ్చాయని ఆయన సన్నిహితులు అంటున్నారు. దాంతో ఇంతకీ ఆ కుర్చీ కథేంటో తెలుసుకోవాలని అందరూ ఆరా తీస్తున్నారు.మహేష్ గౌడ్ ఎన్ఎస్‌యూఐ నుంచి పార్టీలో ఉన్నప్పటికీ ఆ కుర్చీ వచ్చిన తర్వాతే అన్ని కలసి వస్తున్నాయట. ఏ రోజైతే తన ఇంటికి ఆ కుర్చీ వచ్చిందో అనాటి నుంచి రాజకీయాల్లో అన్ని కలసి వచ్చాయని మహేష్ గౌడ్ చెపుతుంటారు. తన ఇంట్లోకి ఆ కుర్చీ రాగానే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ వచ్చిందని సన్నితులతో చెప్తుంటారంట. దాంతో గాంధీ భవన్‌లోని తన ఛాంబర్ లో ఇంటి దగ్గర ఉన్న కుర్చీ తెప్పించుకుని ఇన్ని రోజులు దాంట్లోనే కూర్చున్నారు. ఇప్పుడు పీసీసీ పదవి రావడం తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏ కుర్చీ లో అయితే కూర్చున్నారో అదే కూర్చిని తన కొత్త చాంభర్‌కు మార్పించుకున్నారు.

## క్యాతనపల్లి మున్సిపాలిటీ 9వ వార్డు ఆర్ ఆర్ కాలనీ లో అంగరంగా గణేష్ నిమజ్జనం




**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి సెప్టెంబరు 16:** మంచిర్యాల జిల్లా కేతన పల్లి మున్సిపాలిటీ వార్డు నెంబరు 9 ఆర్ ఆర్ కాలనీలోని వెల్ఫేర్ అసోసియేషన్ వినాయక మండపం లోని వినాయకుని లడ్డు వేలం ? 45100/- కలశం ? 27000/- మందల రాజు రెడ్డి దక్కించుకున్నారు అంగరంగ వైభవంగా కాలనీలోని వాడవాడలా తిరుగుతూ కాలనీ వాసులకు దీవెనలిస్తూ విఘ్నేశ్వరుడు ముందుకు సాగాడు ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కోలాటం తో ముందుకు సాగారు అలాగే పురుషులు యువకులు పిల్లలు డ్రెస్ కోడ్ తో వినాయకుని నిమజ్జనానికి సాగనంపారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల రాజిరెడ్డి కార్యదర్శి కృష్ణమూర్తి వారి కార్యవర్గ సభ్యులు కాలనీవాసులు కార్యవర్గ సభ్యులు సుంకే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గల్ఫ్ దేశాల్లో పనిచేస్తోన్న తెలంగాణ కార్మికుల సంక్షేమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వుల జారీ






1. Ex-gratia of Rs.5 lakhs for families of gulf workers who die in Gulf countries: The legal heir/ family members of a worker who died in Gulf countries due to any cause on or after 07-12-2023 will be entitled to ex-gratia of five lakh Rupees.
2. Constitution of an Advisory Committee to Study Gulf Workers Welfare: A committee be set up to examine various aspects such as the welfare of Gulf Workers, including their migration, their issues and the challenges they face.
3. Conducting special "Pravasi Prajavani": A dedicated grievance counter for Gulf workers families with the name of "Pravasi Prajavaani" be established in the ongoing Prajavaani programme at Praja Bhavan, Hyderabad.
4. Priority admission to the children of Gulf workers in Govt. Residential Schools: Children of Gulf workers will be provided admission on a priority basis in Government Residential Schools.

3. The General Administration Department, the Planning Department and all the Departments that implement the Residential Schools program will take further action to implement the above initiatives in a time bound manner.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANTHI KUMARI
CHIEF SECRETARY TO GOVERNMENT

// FORWARDED BY ORDER //
SECTION OFFICER

**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 16:** గల్ఫ్ కార్మికులు దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోతే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయలు పరిహారం. 2023 డిసెంబర్ 7 నుంచి చోటు చేసుకున్న ఘటనలకు ఇది వర్తిస్తుంది. గల్ఫ్ కార్మికుల స్థితిగతుల అధ్యయనానికి అడ్వైజరీ కమిటీ ఏర్పాటు ప్రజా భవన్ లో కొనసాగుతోన్న ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల కోసం ప్రత్యేకంగా "ప్రవాసి ప్రజావాణి" కౌంటర్ ఏర్పాటు – ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యం.

## జగిత్యాల వాణీ నగర్ త్రిశూల్ యూత్ వారి గణపయ్య మెడలో "నాగాభరణం"



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు సెప్టెంబరు 16:** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణంలో ఒక వింత చోటుచేసుకుంది.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పూజలు అందుకుంటున్న గణపతి మెడలోకి ఒక నాగుపాము చేరి ఆభరణంగా మారింది. పట్టణంలోని వాణి నగర్ లో త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో 48 అడుగుల భారీ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. భారీ విగ్రహంతో పాటు చిన్న గణేశుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి సోమవారం ఉదయం భక్తులందరూ పూజిస్తుండగా ఒక నాగుపాము వచ్చి పూజలు అందుకుంటున్న గణపతి మెడలోకి చేరింది. శివునికి ప్రీతిపాత్రమైన సోమవారం రోజున శివుని మెడలో ఆభరణంగా ఉండే నాగుపాము ఆయన కుమారుడైన గణపతి మెడలోకి వచ్చి చేరిందంటూ భక్తులు విశేషంగా చెప్పుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కేరళలో నిపా కలకలం..

దేశంలో నిఫా వైరస్ కలకలం సృష్టిస్తున్నది. కేరళలో మరో కొత్త కేసు నమోదైంది. వైరస్ సోకిన 23 సంవత్సరాల వ్యక్తిగత సోమవారం మృతి చెందాడు. ఈ క్రమంలో వైరస్‌ని అదుపులో చేసేందుకు అధికారులు ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. మలప్పురం జిల్లాలో మరోసారి మాస్క్‌లను తప్పనిసరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు మాస్క్ నిబంధన కొనసాగుతుందని అధికారులు తెలిపారు. అయితే, పుణేలోని వైరాలజీ నమూనాలను పంపగా.. నిఫా పాజిటివ్‌గా తేలిందని ఆరోగ్యశాఖ మంత్రి వీణాజార్జ్ తెలిపారు. మృతుడితో సన్నిహితంగా ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఇక కేరళలో ఇప్పటి వరకు 2018 నుంచి ఆరు కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం 150 మందిని అబ్జర్వేషన్‌లో పెట్టగా.. ఇద్దరిలో జ్వరం లక్షణాలు ఉన్నట్లు సమాచారం.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com